నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

మాట్లాడుతున్న ఎంపీడీవో సురేందర్

ఎర్రుపాలెం, డిసెంబర్ 6: సీఎం కప్-2024 క్రీడా పోటీల్లో భాగంగా ఎర్రుపాలెం గ్రామ స్థాయిలో ఈ నెల 7, 8 తేదీల్లో, మండల స్థాయిలో 10, 11, 12 తేదీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగా, శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలకు వయోపరిమితి లేదని, వాలీబాల్‌కు 18 సంవత్సరాలు, 2007 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. అథ్లెటిక్స్‌లో 14, 20, 20 సంవత్సరాలు పైబడిన వారికి వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ కోసం ఒక పాస్‌ఫోటో, ఆధార్‌కార్డు, స్టడీసర్టిఫికెట్ తీసుకొని ఈ నెల 7వ తేదీన పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంఈవో మురళీమోహన్ రావు, ఎస్సై వెంకటేశ్, ఎంపీవో గంధం శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, సత్యనారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, నాగేశ్వరరావు, అజీజ్ ఫాతిమా, గోపిరెడ్డి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం: అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వద్దిరాజు, తాతా మధు,ఖమ్మం సిటీ: డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, రఘునాథపాలెం: కోటపాడులో.., సత్తుపల్లిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి

అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తొలుత అం బేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు టీఆర్ఎస్, సీపీఎం, కేవీపీఎస్, తెలంగాణ ఉద్యమకారులు, సేవాలాల్‌సేన, ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ కార్యాలయాల్లో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కోట్లాది మంది జీవితాలల్లో వెలుగులు నింపారన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలన్నారు. నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

- నమస్తే నెట్‌వర్క్

కారేపల్లి: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

ఎర్రుపాలెం: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు

పెనుబల్లి: అంబేద్కర్ నివాళులు అర్పిస్తున్న నాయకులు, బోనకల్లులో సీపీఎం నాయకులు, వైరా టౌన్: నివాళి అర్పిస్తున్న నాయకులు, తిరుమలాయపాలెం: బస్టాండ్ సెంటర్లో.

ఖమ్మం రూరల్‌లో కేవీపీఎస్ నాయకులు, కూసుమంచి: నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌లో, ఖమ్మం సిటీ: మాల మహానాడు ఆధ్వర్యంలో.. ఖమ్మం సిటీ: సేవాలాల్ సేన, ఎల్‌హెచ్‌పీఎస్ నేతల నివాళి

మధిర ఎస్సై సంధ్యకు రివార్డు

ఎస్సై సంధ్యకుకు రివార్డు అందజేస్తున్న ఏసీపీ రెహమాన్

మధిర, డిసెంబర్ 6: మధిర పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎన్ సంధ్యకు, సిబ్బందికి వైరా ఏసీపీ ఏఆర్ రెహమాన్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రివార్డులు అందజేశారు. పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకుని రిమాండ్ చేయడంతో ఎస్సైను, కానిస్టేబుల్, హోంగార్డ్సును ఏసీపీ రివార్డులు అందజేశారు. వీరిని మధిర సీఐ మధు, సిబ్బంది అభినందించారు.

ఆలిండియా బాల్‌బ్యాడ్మింటన్ ఫెడరేషన్ కప్‌కు గోపి ఎంపిక

బోనకల్లు, డిసెంబర్ 6: ఆలిండియా బాల్‌బ్యాడ్మింటన్ ఫెడరేషన్ కప్ చాంపియన్‌షిప్ పోటీలకు బోనకల్లుకు చెందిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుడు బీ గోపి ఎంపిక య్యాడు. కర్ణాటక రాష్ట్రం కొడుగు జిల్లాలో జరిగే ఫెడరేషన్ కప్ పోటీల్లో ఆడనున్నాడు. మూడు రోజుల పాటు హైదరాబాద్ ఏఎస్ రావునగర్‌లో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని తెలంగాణ జట్టులో స్థానం సంపాదించాడు. గోపి ఎంపిక పట్ల జిల్లా కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, అధ్యక్షుడు టీ రామచంద్రరాజు, కోచ్ లింగయ్య, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

సిబ్బందితో మాట్లాడుతున్న కల్పనాబాయి

కూసుమంచి, డిశంబర్ 6: స్థానిక పీహెచ్ సీని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కల్పనాబాయి శుక్రవారం సందర్శించారు. స్టాఫ్ మధ్య సమన్వయ లోపంతో జరుగుతున్న వాటిని పరిశీలించి పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని ఆమె అన్నారు. పల్లె దవాఖానాల నిర్వహణ ఇటీవల వాటి నిధుల విషయంలో వచ్చిన ఆరోపణలపై వాస్తవాలు లేవని వాటిపై కూడా విచారిస్తామన్నారు. ఆసుపత్రి నిర్వహణ ఇతర అంశాలపై డాక్టర్ కిశోర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్లేడులో భవానీ మాత బోనాలు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 6: మండలంలోని సుబ్లేడులో శుక్రవారం భవానీ మాత బోనాల పండుగను ప్రజలు జరుపుకున్నారు. మండలంలోని సుబ్లేడు, మేడిదపల్లి పరిసర ప్రాంతాల, తండాల ప్రజలు బోనాలతో భవానీ మాత ఆలయానికి వెళ్లి సమర్పించారు. తమ గ్రామాలను, ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేశ్‌రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు పూజలు చేశారు.

కిష్టారం ఓసీ ఈఅండ్ ఎం సెక్షన్ రిఫైరింగ్ షెడ్ ప్రారంభం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 6: మండలంలోని కిష్టారం ఓసీ పీవో ఆఫీసులో నూతనంగా నిర్మించిన ఈ అండ్ ఎం సెక్షన్ రిఫైరింగ్ షెడ్‌ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏజీఎం రామకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ రజాక్, కిష్టారం పీవో ఎంవీ నర్సింహారావు, జేవీఆర్ పీవో ప్రహ్లాద్, డీజీఎం సీహెచ్‌పీ సోమశేఖర్, పీవో రమణరావు, ఇంజినీర్లు జగదీశ్, మాధవరావు, కిశోర్, బాలాజీ, సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు పరామర్శ

మధిర, డిసెంబర్ 6: బీఆర్ఎస్ పట్టణ నాయకులు, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. శుక్రవారం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆయనను పరామర్శించారు. ఆయన వెంట చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఎస్‌డీ ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, ఆర్టీసీ ఖాదర్, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, ఆళ్ల నాగబాబు ఉన్నారు.

రేపు యూటీఎఫ్ మండల మహాసభ

వేంసూరు, డిసెంబర్ 6: యూటీఎఫ్ వేంసూరు మండల మహాసభ ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నిర్మలకుమారి తెలిపారు. శుక్రవారం వేంసూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. డిసెంబర్ 14, 15 తేదీల్లో సత్తుపల్లిలో ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, వాటిని జయప్రదం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. మండల అధ్యక్షుడు జీ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఈశ్వరాచారి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు యాకుబ్ అలీ, దీన్‌దయాల్, భాస్కర్‌రావు, మారేశ్వరరావు, రామశేషు, రాంబాబు, ఉమామహేశ్వరరెడ్డి, రవికుమార్, పుష్ప పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏడీఏ

ఎర్రుపాలెం, డిసెంబర్ 6: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్‌చంద్ర శుక్రవారం సందర్శించారు. రైతులు తూర్పార పట్టిన వరి ధాన్యం తాలు, చెత్త, మట్టి లేకుండా తేమశాతం 17 శాతం ఉండేటట్లు చూసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయిశివ, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, ఏఈవో టీ సింధూర్, పీఏసీఎస్ సీఈవో కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పోటు ప్రసాద్ సంస్మరణ సభ

ఖమ్మం రూరల్, డిసెంబర్ 6: మండలకేంద్రంలోని ఏదులాపురం క్రాస్‌రోడ్డు లోగల సీపీఐ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత ప్రసాద్ చిత్రపటానికి పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తన తుదిశ్వాస విడిచే వరకు కమ్యూనిష్టుగా కొనసాగిన ధన్యజీవి పోటు ప్రసాదు అన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంపటి సురేందర్, పుచ్చకాయల సుధాకర్, సిద్దినేని కర్ణకుమార్, చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

మధిర రూరల్, డిసెంబర్ 6: కుష్ఠు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని దెందుకూరు పీహెచ్‌సీలో కుష్ఠు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కుష్ఠు వ్యాధి లక్షణాలున్న వారు దగ్గరలోని ప్రభుత్వాసుత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గరికపాటి సోదరులకు ఎంపీ వద్దిరాజు పరామర్శ

గరికపాటి సోదరులను పరామర్శిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం రూరల్, డిసెంబర్ 6: ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, శ్రీసిటి అధినేత గరికపాటి వెంకట్రావ్, ఆంజనేయప్రసాద్ తండ్రి గరికపాటి రాఘవయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం మండలంలోని కరుణగిరిలో ఉన్న గరికపాటి ఇంటికెళ్లి తొలుత మృతుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట ఆదినారాయణ తదితరులున్నారు.

మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవాలి

మాట్లాడుతున్న డాక్టర్ స్రవంతి

బోనకల్లు, డిసెంబర్ 6: మానసిక ఒత్తిడిని విద్యార్థులు నియంత్రించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఒత్తిడి నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయాల్లో ఒత్తిడికి గురై ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ సమస్యను అధిగమించడం కోసం ప్రభుత్వం టెలిమాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు స్వయంగా టోల్‌ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేయవచ్చన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడం కోసం మెడిటేషన్, మంచినిద్ర, యోగ, మంచి పుస్తకాలు చదవడం, స్నేహితులతో భావాలను పంచుకోవడం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళినిశ్రీ, కళాశాల కౌన్సిలర్లు లక్ష్మీకాంతం, రామకృష్ణ, డాక్టర్ కావ్య, ఏఎన్ఎం సరస్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రంజిత్‌కుమార్

ఎర్రుపాలెం, డిసెంబర్ 6: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు, ఆత్మహత్యల నివారణ, మనోధైర్యాన్ని పెంచుకునే మార్గాలను బనిగండ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ రంజిత్‌కుమార్ శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, చిన్నచిన్న ఒత్తిడిలకు లోను కాకుండా ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాడానికి లక్ష్యంపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి రంజిత్‌కుమార్‌ను కళాశాల అధ్యాకులు, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్, ఏజీఎంవో జీ రామారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

పెనుబల్లి, డిసెంబర్ 6: మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన చింతనగళ్ల భద్రయ్య ఇంట్లో అదేగ్రామానికి చెందిన మిట్టపల్లి శేషగిరిరావు ఏడు క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని 14 సంచుల్లో నిల్వ ఉంచాడు. ఈ బియ్యాన్ని ఏపీలోని వీర్లపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన రామారావుకు తరలించడానికి ఉంచగా పోలీసులు రేషన్ బియ్యాన్ని పట్టుకొని వ్యక్తి శేషగిరిరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

బీమా చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాట్లాడుతున్న సండ్ర

సత్తుపల్లి/వేంసూరు, డిసెంబర్ 6: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ప్రజాపాలన పోయి అరాచకపాలన నడుస్తుందని, ఎమర్జెన్సీని తలపించేలా ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంటకవీరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పిల్లి అశోక్‌కుమార్, పిల్లి పేరయ్య, కడారి సుందర్‌రావులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. వీరు బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకోగా పార్టీ తరపున ఒక్కొక్కరికి మంజూరైన రూ.2 లక్షలు చెక్కులను వారి నామినీలైన పిల్లి కల్పన, పిల్లి లక్ష్మయ్య, కడియారి లలితకుమారికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండేందుకు కార్యకర్తలకు బీమా సౌకర్యం ప్రవేశపెట్టారన్నారు. రాజకీయ అవసరాలకు మాత్రమే నాయకులను, కార్యకర్తలను వాడుకోకుండా కష్టకాలంలో చనిపోయిన కుటుంబాలకు కూడా ఆదుకునే పార్టీ బీఆర్ఎస్‌యే అన్నారు. ప్రశ్నించిన నాయకులను హౌస్ అరెస్టులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన మహానీయుడు కేసీఆర్ అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు ఇచ్చిన హామీలు సైతం ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. రైతు భరోసా జాడే లేదన్నారు. అదేవిధంగా మండలంలోని బుగ్గపాడులో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సేకరించిన భూమిలో తూతూమంత్రంగా పరిశ్రమలు ఏర్పాటు చేశారన్నారు. సత్తుపల్లిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించుకునే గొప్ప అవకాశం తనకే లభించడం ధన్యమైందన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మామిళ్లపల్లి కృష్ణయ్య, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ మోదుగు పుల్లారావు, నాయకులు దొడ్డా హైమావ, తిశంకర్‌రావు, కూసంపూడి రామారావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొడెమెల అప్పారావు, పాలకుర్తి సునీత, రాజు, ఇసంపల్లి వెంకటేశ్వరరావు, జువ్వాజి అప్పారావు,మాచినేని నరేంద్ర, చాగంటి చిన్ననర్సింహారావు, నరుకుళ్ల హరిబాబు, మోరంపూడి కృష్ణ, పత్తిపాటి భిక్షపతి, పత్తిపాటి విజయ్, పాగా వెంకటేశ్వరరావు, రామాల వెంకటేశ్వరరావు, నరేంద్ర, నక్కా సుందరం, కడియారి రమేశ్, సాలి నరేశ్, పాలకుర్తి విశ్వనాథం, పిల్లి ముత్తయ్య, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు సండ్ర పరామర్శ

మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన పాలకుర్తి సుందర్‌రావు, పాలకుర్తి చంద్రశేఖర్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సండ్ర శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. సింగరేణి ప్రభావం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, వాహనదారులు కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంటీటీసీ పాలకుర్తి సునీత రాజు, జువ్వాజి అప్పారావు, నరేంద్ర, నరుకుళ్ల నర్సింహారావు, భిక్షపతి, కడియార రమేష్, విశ్వనాథం ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెనుబల్లి, డిసెంబర్ 6: మండలంలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన బైర్ల బాలాజీ(62) ఈనెల 3న సాయంత్రం ద్విచక్రవాహనంపై వీఎం బంజర వెళ్లి తిరిగి వస్తుండగా బయ్యన్నగూడెం గ్రామం వద్ద మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బాల్గేట్‌ను తగిలి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో బాలాజీ తలకు, కాళ్లకు, చేతులకు, పొట్టకు తీవ్రగాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందాడు. మృతుడి కుమారుడు బైర్ల వెంకటనర్సయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

తిరుమలాయపాలెం, డిసెంబర్ 6: ఖమ్మంలోని వరంగల్ క్రాస్‌రోడ్ సమీపంలోని ఆటోనగర్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పడమటితండాకు చెందిన గుగులోత్ శివరాజు(18), మూడు హర్షవర్ధన్(15) మృతిచెందిన విషయం విధితమే. మృతులు ఇద్దరు సమీప బంధువులు కావడంతో పడమటితండాలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసు ఇన్‌చార్జి దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, పలువురు నాయకులు మృతదేహాలను సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

విద్యార్థినులకు యూనిఫాం పంపిణీ

యూనిఫాం పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

వైరాటౌన్, డిసెంబర్ 6: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు పర్పల్ డీఎన్ఏ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం యూనిఫాంను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకుడు, ఎన్ఆర్ఐ చిత్తలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంపాదన కన్నా సమాజ సేవలో ఎక్కువ సంతృప్తి ఉంటుందన్నారు. అనంతరం చిత్తలూరి శ్రీనివాసరావు దంపతులను వారి తల్లిదండ్రులు కోటేశ్వరరావు మంగతాయారును కళాశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ నవీనజ్యోతి, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మాట్లాడుతున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

మధిర, డిసెంబర్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 1200 మంది యువకులను సోనియాగాంధీ బలి తీసుకుంటే రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా పోరాడిన చరిత్ర మాదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీజేపీ ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, నూతక్కి నర్సింహారావు, విరపనేని అప్పారావు, కుంచం కృష్ణారావు, మర్మకట్ల స్వర్ణకార్, దేవరకొండ కోటేశ్వరరావు, మీనుగు శంకర్, బడిశా అర్జునరావు, రవీందర్, రామకృష్ణ, కత్తి రవి, సురేశ్, బూత్ అధ్యక్షుడు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలను ఖాతరు చేయని అధికారులు

రైతులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెనుబల్లి, డిసెంబర్ 6: మండలంలోని ఏరుగట్ల గ్రామ పంచాయతీ పరిధిలో వెయ్యి ఎకరాల్లో పండించిన వరి ధాన్యాన్ని మూడు కల్లాలు వేసి 40 రోజుల నుంచి కొనుగోలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. మూడు కల్లాలో దాదాపు 30 నుంచి 35 లారీల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉంది. నాలుగు రోజుల క్రితం రైతులు వెళ్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి పరిస్థితి వివరించగా కలెక్టర్ సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ శ్రీలతను పిలిపించి వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. గురువారం కల్లూరు మండలంలో పర్యటనకు వచ్చిన జాతీయ కార్యవర్గ సభ్యులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌చార్జి సుధాకర్‌రెడ్డిని సమస్యను వివరించగా ఆయన ఆదేశాల మేరకు బీజేపీ పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్రా నర్సింహారావు ఆధ్వర్యంలో ధాన్యం ఆరబోసిన కల్లాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాము, సత్యనారాయణరెడ్డి, కొణితాల వెంకటస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అదును, పదును చూసి సాగు చేపట్టాలి